19నుంచి సత్యనారాయణపురం ఉర్సు ఉత్సవాలు

ఇల్లెందురూరల్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మండలం సత్యనారాయణపురం ఉర్సే షరీఫ్ 23వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 19 నుంచి జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. సోమవారం దర్గాలో జరిగిన ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 19న ఇల్లెందు పట్టణంలోని హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి చాదర్ బయలుదేరుతుందని, అదే రోజు సందల్ ఉంటుందని వివరించారు. 20న ఇల్లెందు పట్టణం నుంచి సత్యనారాయణపురం దర్గా వరకు భారీ ఎత్తున్న జులూస్ (ఊరేగింపు) ఉంటుందని వివరించారు. ఎప్పటిలాగే వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

విలక్షణ గళం.. అందెశ్రీ నైజం

- ఉమ్మడి జిల్లాతో ఆయన అనుబంధం అనిర్వచనీయం
- పలు సాహితీ వేదికలను పంచుకున్న ప్రజా వాగ్గేయకారుడు
- ఆయన మరణంతో విషాదంలో సాహితీ మిత్రులు
- ఖమ్మంలో పలువురి నివాళి.. కొవ్వొత్తులతో ర్యాలీ

7


కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న దృశ్యం

అండర్-17 కబడ్డీ బాలికల విజేత ఖమ్మం

- ముగిసిన రాష్ట్రస్థాయి 69వ పాఠశాలల క్రీడా సమాఖ్య క్రీడలు
- బాలికల రన్నరప్‌గా నిలిచిన నల్లగొండ
- బాలుర విభాగంలో హైదరాబాద్ విజేత, రన్నరప్‌గా ఖమ్మం

7


బాలికల విభాగంలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న ఖమ్మం బాలికల జట్టు

సదరం శిబిరానికి.. ప్రత్యేక విభాగం

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- రాష్ట్రంలో రెండో స్థానంలో ఖమ్మం


సదరం శిబిరాల నిర్వహణకు సిద్ధమవుతున్న ప్రత్యేక విభాగం

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సదరం శిబిరాల నిర్వహణలో ఖమ్మం జిల్లా రెండో స్థానంలో ఉంది. మొదటిస్థానంలో నల్లగొండ ఉండగా.. రెండో స్థానంలో ఖమ్మం ఉంది. ప్రతీ నెలలో కనీసం ఐదు సదరం శిబిరాలను నిర్వహిస్తున్నారు. వీటికి కనీసం ఒక్కో శిబిరానికి 100నుంచి 150 మంది హాజరవుతున్నారు. వీరిలో కనీసం 60 నుంచి 70 మందిని వికలత్వానికి అర్హులుగా అధికారులు తేల్చుతున్నారు. డీఆర్డీఏ, జిల్లా జనరల్ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదరం శిబిరాన్ని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇప్పటికే ఇక్కడ జరుగుతున్న అవినీతిపై అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో సదరం శిబిరానికి హాజరయ్యే వికలాంగులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇప్పటి వరకు తాత్కాలికంగా సౌకర్యాలను ఏర్పాటు చేసిన అధికారులు ఇక నుంచి శాశ్వతంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం వెల్‌నెస్ కేంద్రంలో రెండు గదులను ఇటీవలే కేటాయించారు. మొత్తం నాలుగు గదుల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. హెల్ప్ డెస్క్, వైద్యుల పరీక్షల గదులతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉండేలా ఇలా అన్ని సదుపాయాలు ఉండేలా దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సదరం క్యాంపు కార్యాలయాన్ని సోమ వారం ముస్తాబు చేస్తున్నారు. రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు. ఇది అందుబాటులోకి తీసుకొచ్చి పూర్తి పారదర్శకంగా వాస్తవ వికలత్వం ఉన్న వారికి శాశ్వతంగా వికలాంగ ధ్రువీకరణ (యూడీఐడీ) కార్డులను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో దీన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నరేందర్ తెలిపారు.

అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ప్రక్రియ అడుగు కూడా ముందుకు పడటం లేదు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు రాయితీతో ఫీజు చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం గతేడాది కల్పించగా.. జిల్లాలో భారీగా దరఖాస్తుదారులు ఫీజు చెల్లించారు. ఈ క్రమంలో జిల్లావ్యాప్తంగా మొత్తం ఎల్ఆర్ఎస్ కింద 1,00,453 దరఖాస్తులు రాగా, ఇందులో 80,653 దరఖాస్తులు సక్రమంగా ఉన్నాయని, క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లించాలని లెటర్లు జారీ చేశారు. అయితే జిల్లాలో 27,072 దరఖాస్తులకు గాను రూ.106.05కోట్లు రుసుం చెల్లించారు. ఇలా రుసుం చెల్లించిన వాటికి గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు ఆన్‌లైన్ క్రమబద్ధీకరణ పూర్తిచేయాలి. ఫీజు చెల్లించి పది నెలలు కావస్తున్నా ఈప్రక్రియ ముందుకు పోవడంలేదు. మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లోనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి.



ఏదీ క్రమబద్ధీకరణ?

- నెలలు గడుస్తున్నా కదలని ఎల్ఆర్ఎస్ ఫైళ్లు
- ఆదాయం అందుకుని.. ప్రక్రియను మరిచారు
- జిల్లాలో 27,072 దరఖాస్తులు 13,525పూర్తి

ఖమ్మం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఖమ్మం సుడా పరిధిలో 20,208దరఖాస్తులు రాగా 18,764దరఖాస్తులకు అనుమతిచ్చారు. దీంతో 5,864మంది క్రమబద్ధీకరణకు రూ.16.13కోట్లు చెల్లించారు. ఇప్పటి వరకు కేవలం 1,873దరఖాస్తులు మాత్రమే ప్రొసీడింగ్స్ మంజూరయ్యాయి. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో జిల్లావ్యాప్తంగా 12,533దరఖాస్తులు రాగా అందులో 10,378దరఖాస్తులకు క్రమబద్ధీకరణ సొమ్ము చెల్లించేందుకు అనుమతి కల్పించారు. ఇందులో 1,862దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు కింద రూ.4.95కోట్లు చెల్లించగా, కేవలం 322దరఖాస్తులు మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 40,175దరఖాస్తులు రాగా 29,418దరఖాస్తులకు ఫీజు చెల్లించేందుకు అనుమతిచ్చారు. దీంతో 12,657దరఖాస్తుదారులు రూ.59.49కోట్లు ఫీజు చెల్లించారు. ఇప్పటి వరకు 6,714దరఖాస్తులకు మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు. సత్తుపల్లి మునిసిపాలిటీలో 3,690 దరఖాస్తులకుగాను 3,087దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించేందుకు అనుమతిచ్చారు. 665మంది రూ.3.25కోట్లు క్రమబద్ధీకరణ రుసుం చెల్లించగా ఇప్పటి వరకు 574దరఖాస్తులకు మాత్రమే ప్రొసిడింగ్స్ ఇచ్చారు. మిగిలినవి పెడింగ్‌లో ఉన్నాయి. కల్లూరు మొత్తం 1,851దరఖాస్తులు రాగా 1,747దరఖాస్తులకు అనుమతిచ్చారు. 239 దరఖాస్తుదారులు రూ.59లక్షలు క్రమబద్ధీకరణ సొమ్ము చెల్లించగా 128దరఖాస్తులకు మాత్రమే ప్రొసిడింగ్స్ అందించారు. మధిరలో 4,306 దరఖాస్తులు రాగా 3,997అనుమతిచ్చారు. ఇందులో 1,106దరఖాస్తుదారుల నుంచి రూ.5.09కోట్లు రుసుం స్వీకరించారు. ఇప్పటి వరకు 955 దరఖాస్తులు మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఎర్రుపాలెం మండలంలో 14,158దరఖాస్తులు రాగా 10,020దరఖాస్తులకు అర్హత కల్పించారు. ఇందులో 3,963 దరఖాస్తుల నుంచి రూ.14.02కోట్లు చెల్లించగా 2,465దరఖాస్తులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. వైరా మునిసిపాలిటీలో 3,532దరఖాస్తులు రాగా 3,442దరఖాస్తులకు అనుమతి ఇచ్చారు. ఇందులో 726మంది రూ.2.35కోట్లు ఫీజు చెల్లించారు. 2,465దరఖాస్తులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. మిగతావి పెండింగ్‌లో ఉన్నాయి.

కదలని ఫైళ్లు తిరగుతున్న దరఖాస్తుదారులు

మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రొసీడింగ్స్ కోసం తిరుగుతున్నా రేపు మాపు అంటూ తిప్పించుకుంటున్నారు. వాస్తవానికి ఆన్‌లైన్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25శాతం సొమ్మును ప్రభుత్వం గత డిసెంబరు వరకు రాయితీ కలిపిస్తూ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత మేవరకు పొడిగిస్తూ వెళ్లింది. ఎక్కువశాతం మంది లబ్ధిదారులు డిసెంబరులోగానే క్రమబద్ధీకరణ రుసుం చెలించారు. ఇలా ఆన్‌లైన్‌లో తమ ప్లాట్లను ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించేందుకు సొమ్ము చెల్లించినా ప్రక్రియ మాత్రం నత్తనడకన నడుస్తోంది. డబ్బులు చెల్లించిన 27,072దరఖాస్తుల్లో కేవలం 13,525దరఖాస్తులకు మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు. సగం పెండింగ్‌లో (మిగతా 8వ పేజీలో)

పంటల కొనుగోళ్లలో

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్
- ధాన్యం, పత్తి, సోయా, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్

6

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలో

రామ్‌చరణ్‌కు బంగారు పతకం

- అభినందించిన డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి

7

కౌలు రైతులు సీసీఐ కేంద్రాల్లో

పత్తి అమ్ముకోవచ్చు

వివరాలను రైతు కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి : కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి):కౌలు రైతులు కూడా మద్దతు ధరకు సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు దళారుల బారిన పడకుండా పత్తిని మద్దతు ధరకు విక్రయించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునేందుకుగాను కౌలు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఆ తర్వాత సీసీఐ కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

సదరం అవకతవకలపై

కలెక్టర్ ఆగ్రహం

- రెండేళ్లలో రెండు కోట్లు జరిగినట్టు ప్రాథమిక అంచనా
- సీనియర్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు
- విధుల నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ తొలగింపు
- వికలత్వం జారీ చేసిన వైద్యుడికి నోటీసు
- మరో ఇద్దరు అధికారులకు షోకాజ్

6

ఇదేం తీరు సార్లూ...

- ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయుల విధులు
- ఇబ్బందులు పడిన రఘునాథబంజర పాఠశాల విద్యార్థులు


తరగతి గదిలో విద్యార్థులు

కల్లూరు, నవంబరు10 (ఆంధ్రజ్యోతి) : అది కల్లూరు మండలం రఘునాథబంజర గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల. సోమవారం ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు మొత్తం 35మంది విద్యార్థులు ఉండగా.. హెచ్ఎంతో కలిపి ఐదుగురు ఉపాధ్యాయలు పనిచేస్తున్నారు. అయితే సోమవారం వారంతా విధినిర్వహణలో చూపిన నిర్లక్ష్యం విద్యార్థులకు ఇబ్బందికరంగామారింది. ఒకరు విధి నిర్వహణలో భాగంగానే జిల్లా కేంద్రంలో శిక్షణకు వెళ్లగా, మరో ఉపాధ్యాయురాలు సెలవులో ఉన్నారు. ఇంకొకరు అనుమతి కోరకుండా సెలవు పెట్టి.. పాఠశాల సమయంలో సమాచారం అందించారని తెలిసింది. ఇక పాఠశాల హెచ్ఎం విధులకు ఆలస్యంగా రాగా, మరో ఉపాధ్యాయుడు విధులకు హాజరై తరగతి గది బయట మొబైల్ ఫోన్‌లో కాలక్షేపం చేసినట్టు సమాచారం. నిర్వహణకు పర్యవేక్షించాల్సిన హెచ్ఎం విధులకు ఆలస్యంగా రావడం మరింత చర్చకు దారితీసింది. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయల కోసం ఎదురు చూసి ఎంతకి రాక పోవటంతో కొందరు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చదివారు. ఈ విషయమై ఎంఈవో నివేదితను వివరణ కోరగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీరామ పునర్వసు దీక్ష స్వీకరణ

- పునర్వసు సందర్భంగా భద్రగిరి ప్రదక్షిణ
- శివయ్యకు ప్రత్యేక పుష్పార్చన, గోదావరికి నదీ హారతి
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

6

ప్రతీ దరఖాస్తును జవాబుదారీతనంగా తీసుకోవాలి

ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో అందిన ప్రతీ దరఖాస్తును జవాబుదారీతనంగా తీసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే మనకు ప్రధానమని వారి సమస్యలను విని వారు తీసుకొచ్చిన సమస్య పరిష్కారంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి సత్వరమే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలోని పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఏ.పద్మశ్రీ, డీఆర్డీవో ఎన్.సన్యాసయ్య, జిల్లా అధికారులు డీఎస్వో చందన్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ మహేష్‌కుమార్, డిప్యూటీ సీఈవో నాగపద్మజ., డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందిన ఫిర్యాదుల్లో కొన్ని..


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో శ్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థులు పెద్దసంఖ్యలో వచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.
- ఏన్కూరు మండల కేంద్రానికి చెందిన సున్నా సావిత్రి, తన భర్త సున్నా వెంకయ్య పేరుతో ఉన్న వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలంటూ కలెక్టర్‌ను వేడుకుంది.
- మధిర మండలం నాగవరప్పాడుకు చెందిన వాడకుప్పలా నాగార్జునరావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించుకునేందుకు అవకాశాన్ని కల్పించాలంటూ కలెక్టర్‌ను వేడుకున్నాడు.
- కొణిజర్ల మండలం కొండవనమల గ్రామానికి చెందిన గీతకార్మికులు తాము కల్లుగీతను వృత్తిగా నమ్ముకుని కల్లును అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని మా గ్రామంలో తాటిచెట్లను నరికి వేస్తున్నారని ఇప్పటికే సుమారు 30తాటి చెట్లను నరికివేశారని అదేమని అడిగితే బెదిరిస్తున్నారంటూ కల్లు గీత కార్మికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



డీఈవోగా చైతన్య జైనీ

ఖమ్మం ఖానాపురం హవేలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ అధికారిగా చైతన్య జైనీను నియమిస్తూ పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉంటూ సెలవులో ఉన్న జైనీని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించారు. రెండు రోజుల్లో నూతన డీఈవో బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే ఇంచార్జ్ డీఈవోగా అదనపు కలెక్టర్ శ్రీజ ఉండగా పూర్తి స్థాయి డీఈవోను నియమించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందించారు.

సదరం అవకతవకలపై కలెక్టర్ ఆగ్రహం

- సీనియర్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు
- విధుల నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ తొలగింపు
- వికలత్వం జారీ చేసిన వైద్యుడికి నోటీసు
- మరో ఇద్దరు అధికారులకు షోకాజ్

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సదరం ధ్రువీకరణ పత్రాల జారీలో అవకతవకలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరం సర్టిఫికెట్ల జారీలో రెండేళ్లలో రూ. 2కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. దీంతో ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెన్షన్ చేయగా, సదరం డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను తొలగించి అతనిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రతి నెలా నాలుగు నుంచి ఐదు వరకు సదరం శిబిరాలను నిర్వహిస్తున్నారు. వీటిలో వికలత్వం ఉన్న వారికి పరీక్షలను నిర్వహించి వైద్యులు వారికి ఉన్న పరిస్థితి ఆధారంగా శాతాన్ని వేసి ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో గత రెండేళ్లగా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిపై పలు ఆరోపణలు వచ్చాయి. ఇక్కడ పనిచేస్తున్న ఓ డీఈవో (డేటా ఎంట్రీ ఆపరేటర్) కు వికలత్వం లేకపోయినా.. సదరం ధ్రువీకరణ పత్రాన్ని పొందారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా మహిళాప్రాంగణం మేనేజర్ విజేత గత నెల రోజుల క్రితం ఆస్పత్రిలో సదరం విభాగంలో విచారించారు. ఆమె నివేదిక ఆధారంగా ఇక్కడి సిబ్బందిపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చర్యలు తీసుకున్నారు.

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

సదరం విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న విష్ణు వినాయక్‌ను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతను సదరం ధ్రువీకరణ పత్రాలకు డబ్బులు తీసుకుని వికలత్వం లేకున్నా ఉన్నట్లు సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో.. ఆయన్ను సస్పెండ్ చేశారు. ఇక్కడే పనిచేస్తున్న చరణ్‌రాజ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ తనకు వికలత్వం లేకపోయినా.. వికలాంగుడిని అంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాన్ని పొంది ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో అతన్ని విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసును నమోదు చేయాలంటూ కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇతనికి వికలత్వం సర్టిఫికెట్‌కోసం పరిశీలించి వికలత్వాన్ని సిఫారసు చేసిన డాక్టర్ తోట లక్ష్మణ్‌కు నోటీసు అందించారు. వారం రోజుల్లో దీనిపై సమాధానం ఇవ్వాలంటూ ఆదేశించారు. సదరంతో పాటు ఆస్పత్రిలో అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అప్పటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్‌కు, ఆర్ఎంవో రాంబాబుకు షోకాజ్ నోటీసులను కలెక్టర్ జారీ చేశారు. దీనిపై సమగ్రంగా నివేదిక ఇవ్వాలన్నారు. విధి నిర్వహణ పట్ల అలక్ష్యానికి కారణాన్ని తెలపాలంటూ నోటీసు జారీ చేశారు. దీంతో జిల్లా ఆస్పత్రిలో అలజడి మొదలైంది. వైద్యాధికారులు, సిబ్బంది ఐదుగురిపై చర్యలకు ఆదేశాలు రావడంతో సిబ్బంది ఒకింత వణికిపోయారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సరిపడా కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను ప్రభుత్వమే సేకరించాలని కోరుతూ.. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట రైతులు రెండున్నర గంటల పాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తుపాకుల నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవసాయ నూతన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. మన దేశ పంటల ఎగుమతులపై ఆంక్షలు విధించిన దేశాలకు సంబంధించి వారి దిగుమతులు విదేశీ పత్తి, మొక్కజొన్న, వరి ఇతర వ్యవసాయ పంటల దిగుమతులపై 50 శాతం సుంకాలను విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తి సత్యం, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఏనుగు చంద్రం, రాష్ట్ర నాయకులు ఎస్‌కె. ఉమర్, ప్రసాద్, కృష్ణ, రాంబాబు, సీతారాములు, ఏఐటీఎఫ్ జిల్లా కన్వీనర్ మోకాళ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

శ్రీరామ పునర్వసు దీక్ష స్వీకరణ



లింగాకారంలో దీపాలను వెలిగించిన దృశ్యం



భద్రగిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

- పునర్వసు సందర్భంగా భద్రగిరి ప్రదక్షిణ
- శివయ్యకు ప్రత్యేక పుష్పార్చన, గోదావరికి నదీ హారతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

భద్రాచలం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామపునర్వసు దీక్ష సోమవారం నుంచి ప్రారంభమైంది. కార్తీకమాసంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీరామ పునర్వసు దీక్షను ప్రారంభిస్తారు. ఈ సమయంలో భద్రుని కోవెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా.. భక్తులు పునర్వసు దీక్షను స్వీకరించారు. ఈ దీక్ష 27రోజుల పాటు సాగనుండగా.. ముగింపును పురస్కరించుకొని భద్రగిరి ప్రదక్షిణ, దీక్ష ముగింపు, శ్రీ సీతారామచంద్రస్వాముల రథ సేవ, మరుసటి రోజున పట్టాభిషేకం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా.. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని భద్రగిరి ప్రదక్షిణను శ్రీరామ భక్తులు నిర్వహించారు. భక్తరామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావుతో పాటు ఏఈవో శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, అధిక సంఖ్యలో రామ భక్తులు ఈ భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.

శివయ్యకు ప్రత్యేక పుష్పార్చన

కార్తీకమాసంలో మూడో సోమవారాన్ని పురస్కరించుకొని రామాలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ అన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పుష్పార్చన స్వామి వారికి నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామి వారికి అర్చన చేశారు. అదేవిధంగా చిత్రకూట మండపంలో సత్యదేవుని వ్రతాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సాయంత్రం పవిత్ర గోదావరికి నదీ హారతిని సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవో శ్రావణ్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

● భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు

పాల్వంచ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ముందుగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు అందించారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని, వెంటనే స్పందించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, సీఐ సతీష్, టౌన్ ఎస్సై సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

దళారులకు మద్దతు పలకడం విడ్డూరం

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందుటౌన్/ఇల్లెందు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న రైతులకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం మద్దతు ధరను రూ. 2,400గా నిర్ణయిస్తే కొంతమంది నాయకులు మొక్కజొన్న కొనుగోలు చేసే వ్యాపారులకు దళారులుగా మారి మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమరారం, మాణిక్యారం, పోలారం తదితర ప్రాంతాల్లో మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం చేసే విధంగా కేవలం అతితక్కువ ధరలకే అమ్మకాలు చేసే విధంగా రేటును నిర్ణయించడం సబబు కాదన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మొక్కజొన్న రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరను ఎక్కువ మొత్తంలో నిర్ణయించిందన్నారు. ఒక పార్టీకి చెందిన కొంతమంది నాయకులు రైతుల నోట్లో మట్టికొట్టే విధంగా అనధికారికంగా చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన వారిపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన మ్యూజియంను తిలకిస్తున్న దృశ్యం

గిరిజన మ్యూజియాన్ని సందర్శించిన కెనడా ఎన్జీవో ఆర్గనైజర్

భద్రాచలం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) :భద్రాచలంలోని గిరిజన మ్యూజియాన్ని కెనడా దేశంలోని ఆల్‌బెర్ట్ కాలేజీకి చెందిన సోషల్ వర్కర్ ఎన్జీవో ఆర్గనైజర్ జోసెఫ్ జాక్సన్, ఛత్తీస్‌గఢ్ సభ్యుల బృందం సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా గిరిజన మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలను పరిశీలించారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార్య వ్యవహార విధానం, పనిముట్లను తిలకించారు. అనంతరం జోసెఫ్ జాక్సన్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని నేటి యువతకు తెలిసేలా ఏర్పాటు చేసిన ఈ గిరిజన మ్యూజియం భవిష్యత్ తరాలకు కావాల్సిన సమగ్ర సమాచారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ బృందం పపుల్ల వాసం, మ్యూజియం ఇన్‌చార్జ్ వీరస్వామి పాల్గొన్నారు.

కూలీల కొరతను అధిగమించే మొక్కజొన్న విత్తన యంత్రం

తల్లాడ, నవంబరు10(ఆంధ్రజ్యోతి):కూలీల కొరతతో పాటు అదనపు ఖర్చును అధిగమించేందుకు మొక్కజొన్న విత్తనవిత్తేయంత్రాన్ని రైతులు రూపొందించారు. అధికవర్షాలు, చీడపీడల వల్ల పత్తి పంటకు నష్టం రావడంతో పత్తి పైరును తొలగించి రైతులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేపట్టారు. ప్రస్తుతం తల్లాడ మండలంలోని నారాయణపురం, రెడ్డిగూడెం, తదితర గ్రామాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగులో భాగంగా విత్తనం నాటేందుకు ఎకరానికి ఐదుగురు కూలీల అవసరం ఉంటుంది. ఇందుకు కూలీలకు ఎకరానికి రూ.3500 వంతున చెల్లించాల్సి ఉండేది. కూలీల కొరతతో పాటు అదనపు వ్యయం కావడంతో ప్రత్యామ్నాయంగా రైతులు మొక్కజొన్న విత్తనం విత్తే రూ.6వేలు వ్యయంతో ఫైబర్ ఇనుప పళ్లతో కూడిన ప్రత్యేక యంత్రాన్ని రూపొందించారు. ఈయంత్రంతో ఒక కూలీ ఖర్చు రూ.600తో రోజుకు రెండున్నర ఎకరాలలో మొక్కజొన్న విత్తనం విత్తుతున్నారు. కొందరు రైతులు కలిసి వత్తే యంత్రాన్ని తయారు చేయించడంతో కూలీల కొరత అదనపు వ్యయాన్ని అధిగమిస్తున్నారు.



మొక్కజొన్న విత్తన యంత్రం

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

తల్లాడ, నవంబరు10 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి అండర్ 19 జూనియర్ వాలీబాల్ పోటీలకు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈమేరకు సోమవారం రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11నుంచి 15వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి అండర్ 19 జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్స్‌కు ఎంపికయ్యాడు. అక్షయ్‌కుమార్‌ని చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రత్నాకరరావు, తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ అధ్యక్షుడు దరావత్ కృష్ణ, జీవీఆర్, రోబో, శ్రీకాంత్, సైదులు తదితరులు అభినందించారు. స్థానిక వాలీబాల్ క్రీడా ప్రాంగణంలో అక్షయ్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

పంటల కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ధాన్యం, పత్తి, సోయా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్
పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రులు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ధాన్యం, కాటన్, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సోమవారం హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, సంబంధిత అధికారులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్నీ సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం సేకరణ కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ విద్యాచందన, వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎం సివిల్ సప్లయి త్రినాథ్‌బాబు, మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కొత్తగూడెం గ్రంథాలయం వద్ద నిరుద్యోగ దీక్ష
డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, హరికృష్ణ



గ్రంథాలయం వద్ద నిరుద్యోగ దీక్షలో పాల్గొన్న నిరుద్యోగులు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దేశంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు యువతకు ఇచ్చిన హామీలు కేవలం ఓట్లు దక్కించుకునే ఎత్తుగడ లేనని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాళంగి హరికృష్ణలు విమర్శించారు. సోమవారం డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం గ్రంథాలయం వద్ద నిర్వహించిన నిరుద్యోగ దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతీఇంటికి ఒక ఉద్యోగం, నెలకు నాలుగువేలు నిరుద్యోగ భృతి, ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త నియామకాల వేగవంతం, యువతకు ప్రాధాన్యత వంటి హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా యువతకు ఎటువంటి ఉపశమనం కలుగలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులకు మరో నిరాశగా మిగిలిందన్నారు. అర్హులైన నిరుద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా, ఆధార్ కార్డు తప్ప ఇంకే అవసరం లేదని చెప్పి ప్రైవేట్ జాబ్ మేళాలు నిర్వహించడం దారుణమన్నారు. ఆ మేళాల ప్రచార పోస్టర్లలో ప్రభుత్వ పెద్దల ఫోటోలు పెట్టడం ప్రభుత్వ విధానాల ద్వంద స్వరూపాన్ని చూపుతుందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువతను ఆకర్షించడానికి హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ వాగ్దానాలను మరిచిపోయిందని డీవైఎఫ్ఐ నేతలు మండిపడ్డారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని యువత హామీలను అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్, బీటీపీఎస్, నవభారత్, భద్రాచలంలోని ఐటీసీ పేపర్‌బోర్డు వంటి పరిశ్రమల్లో కనీసం 75 శాతం స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బయ్యా అభిమన్యు, నాగకృష్ణ, విజయ్, జగన్, అభిమిత్ర, అనిల్, సంతోష్, మురళి, రాము, రాములు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోండి...

ప్రయాణ ప్రాంగణం పశువులకు ఆవాసం

రాత్రి వేళల్లో ప్రయాణికులకు దీటుగా పశువులు మకాం

ఇల్లెందు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రాత్రి వేళల్లో పశువులకు ఆవాసంగా మారింది. నిత్యం ఇల్లెందు బస్టాండ్ నుంచి వందలాది మంది ప్రయాణికులు రాత్రి వేళల్లో సైతం ప్రయాణిస్తుంటారు. కాగా బస్టాండ్‌లో రాత్రి వేళల్లో పర్యవేక్షణ సిబ్బంది లేకపోవడంతో పెద్ద సంఖ్యలో పశువులు బస్టాండ్‌లోనే తిష్టవేస్తున్నాయి. వాటిని అదిలిస్తే ప్రయాణికులను పొడిచేందుకు సైతం సిద్ధపడుతుండటంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రయాణికులు కూర్చుండే బెంచీలపైనే పశువులు పడుకోవడంతో చేసేది ఏమీలేక ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేకించి వర్షాలు కురుస్తున్న సమయంలో బస్టాండ్ పశువులు, కుక్కలకు నిలయంగా మారుతుందని ప్రయాణికులు వాపోతున్నారు.



ఇల్లెందు ఆర్టీసీ బస్టాండ్‌లో పశువులు

న్యాయం చేయండి...

ఐదేళ్లు ఆయాగా పని చేయించుకుని అకారణంగా నన్ను తొలగించారు
అంగన్‌వాడీ కేంద్రం ఎదుట కూరం పద్మ నిరసన



అంగన్‌వాడీ కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఆయా పద్మ

ములకలపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ములకలపల్లి మండలం మాధారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలుగా ఆయాగా పని చేయించుకుని అకారణంగా నన్ను తొలగించారని సోమవారం అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆయా కూరం పద్మ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు వేల రూపాయల జీతంతో పనిచేస్తున్నానని, మా నాయనమ్మ కూరం ముత్తమ్మ మరణాంతరం ఆమె స్థానంలో ఈ ఆయా ఉద్యోగంను అంగన్‌వాడీ టీచర్ బోడెబట్ల భూషమ్మ నాకు ఇచ్చారని తెలిపింది. టీచర్ భూషమ్మ మనుముందు రెగ్యులర్ చేస్తాను అని చెప్పి, ఆరువేల వరకు జీతం వస్తుందని చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలనగా ఓపెన్ పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించానట్లు పేర్కొన్నారు. 2021సంవత్సరం నుంచి నేను పనిచేస్తున్నాని ఇంట్లో పరిస్థితుల రిత్యా నేను కొన్ని రోజులు అంగన్‌వాడీకి రాలేకపోయానని ఆ విషయాన్ని టీచర్ భూషమ్మకు తెలియజేసినా నాకు తెలియకుండా కొత్తగా అంగన్‌వాడీ ఆయాగా వేరే వారిని నియమించారని ఆమె తెలిపింది. కావున కూరం పద్మ అంగన్‌వాడీ సెంటర్ ఎదుట కూర్చొని నాకు న్యాయం చేయాలంటూ నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్‌ను వివరణ కోరగా నేను ఎవరికీ ప్రభుత్వంచే ఉద్యోగం ఇప్పిస్తానని అనలేదు. నా సొంతంగా నేను రెండు వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఎటువంటి సమాచారం లేకుండా గత మూడు నెలలుగా కూరం పద్మ అంగన్‌వాడీకి రావడం లేదని, పిల్లలకు ఇబ్బంది అవుతున్న కారణం చేత వేరే వారిని నియమించుకోవడం జరిగిందని టీచర్ తెలిపారు.

ఉమ్మడి కుటుంబం ప్రాముఖ్యతను గుర్తించాలి

పాల్వంచ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కుటుంబం ప్రాముఖ్యతను అందరూ గుర్తించాలని రాష్ట్ర సేవికా సమితి కుటుంబ ప్రభోదన్ ప్రముఖ్ జ్యోతిర్మయి అన్నారు. సోమవారం పాల్వంచ బొల్లోరిగూడెంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సంఘ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పాల్వంచ పట్టణ వ్యాప్తంగా ఉమ్మడిగా నివసిస్తున్న కుటుంబాల పెద్దలను పాఠశాల హెచ్‌ఎం సుజాత అభినందించి సన్మానించారు. పాఠశాలకార్యదర్శి ఆకుల ఆనంద్, ఉపాధ్యక్షుడు పైడిపల్లి మహేష్, 106మంది మాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీకి వనమా వాసు విరాళం



బక్కని నర్సింహులుకి విరాళం అందిస్తున్న ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు వనమా వాసు

ఖమ్మం మామిళ్లగూడెం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీ పునర్వైభవానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కోరారు. ఖమ్మం జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు వనమా వాసు సోమవారం హైదరాబాద్‌లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులుని మర్యాదపూర్వకంగా కలిశారు, రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అభివృద్ధికి ఏ పిలుపునిచ్చినా అమలుచేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. పార్టీ ఆర్థిక అవసరాల కోసం తన వంతు సాయంగా పార్టీ ఫండ్‌గా లక్ష రూపాయలను ఆయన బక్కనికి అందజేశారు. ఈ సందర్భంగా వనమా వాసును పార్టీ నేతలు అభినందించారు.

విలక్షణ గళం.. అందెశ్రీ నైజం

ఉమ్మడి జిల్లాతో ఆయన అనుబంధం అనిర్వచనీయం
పలు సాహితీ వేదికలను పంచుకున్న ప్రజా వాగ్గేయకారుడు
ఆయన మరణంతో విషాదంలో సాహితీ మిత్రులు



నెలనెల వెన్నెల కార్యక్రమానికి హాజరైన అందెశ్రీ (ఫైల్)

ఖమ్మంఖానాపురంహవేలి/ కొత్తగూడెం సాంస్కృతికం/ భద్రాచలం / ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, సినీ రచయిత, ప్రజా వాగ్గేయకారుడు రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత అందెశ్రీ (అందె ఎల్లయ్య)ది నైజం ఎంతో ప్రత్యేకం. ఆయన గళం యావత్ తెలంగాణ సమాజ గొంతుకై మారుమోగింది. తెలంగాణ సాంస్కృతిక జీవనానికే కాదు ఉద్యమానికీ ఊపిరిగా నిలిచిన ఆయన రచనలు, పాటలు చెరగని ముద్రవేశాయి. మాయమైపోతున్నడమ్మ మనిషన్నవాడు అంటూ అంతరించిపోతున్న మానవ విలువలను ఎలుగెత్తి చాటిన ఆయన అనేక గీతాలను రచించి, ఆలపించి.. గొప్ప ప్రజాకవి, రచయితగా సాహితీ సమాజానికి ధ్రువతారగా నిలిచారు. అంతటి కీర్తిప్రతిష్ఠలను అందుకున్న అందెశ్రీ సోమవారం కన్నుమూయడంతో సాహితీప్రియులు విషాదసంద్రంలో మునిగిపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పలు ప్రాంతాల్లో పాటలు పాడి జనంలో తెలంగాణ యాస, భాషను వివరించారు. ఆయన సాహితీ ప్రయాణంలో ప్రజావాగ్గేయకారుడు జయరాజు, ప్రముఖ కవులు యాకూబ్, అఫ్సర్, సీతారాం, ప్రసేన్, ఆనందాచారి తదితరులతో ప్రత్యేక అనుబంధం ఏర్పరుచుకున్నారు. ఖమ్మంలో జరిగే నెలనెలా వెన్నెల 65వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన మాట, పాటతో మాయమైపోతున్న మనిషి విలువల గురించి చేసిన ప్రసంగం, పాట రూపంలో వినిపించిన గళం నేటికీ హృదయాల్లో నిలిచింది. అందెశ్రీ మృతికి నెల నెల వెన్నెల నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, అధ్యక్షులు మోటమర్రి జగన్మోహన్‌రావు, కోశాధికారి దేవేంద్ర, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత, గౌరవాధ్యక్షుడు వీవీ అప్పారావు, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ, వేముల సదానంద్ సంతాపం తెలిపారు. మరోవైపు అందెశ్రీకి కొత్తగూడెంతోనూ ఎంతో అనుబంధం ఉంది. ఆయన కొత్తగూడెంలో నిర్వహించిన జాతీయ స్థాయి బాలోత్సవ్ కార్యక్రమానికి పలుమార్లు హాజరై ఉత్తేజపరుస్తూ చేసిన ప్రసంగాలు, పాడిన గేయాలను స్మరించుకున్నారు. అందెశ్రీతో తమకున్న అనుబంధాన్ని డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, కవి మండవ సుబ్బారావు గుర్తుచేసుకున్నారు.

గోదావరి స్నానం....రామయ్య దర్శనం

అందెశ్రీకి దక్షిణ అయోధ్య భద్రాచలంతోనూ ఎనలేని అనుబంధం ఉంది. భద్రాచలం లేదా కొత్తగూడెం పరిసరాల్లో ఏ ప్రాంతానికి వచ్చినా గోదావరిలో స్నానం చేసి రామయ్య దర్శనం చేసుకునేందుకు ఆసక్తి చూపేవారు. ఆయనతో ఉన్న బంధాన్ని స్థానిక కళాకారులు, రచయితలు, కవులు, తెలంగాణవాదులు నెమరవేసుకుంటున్నారు. భద్రాచలానికి ఆరుసార్లు వచ్చిన అందెశ్రీ పట్టణంలోని హిందీ ఉపాధ్యాయులు, రచయిత, కవి వీధుల రాంబాబును ఎక్కువగా కలుస్తూండేవారు. అంతే కాదు భద్రాచలంలో వీధుల రాంబాబు రచించిన 'సమీక్షణ' పుస్తకాన్ని అందెశ్రీ ఆవిష్కరించారు. అలాగే తాను రాసిన నిప్పులవాగు తెలంగాణ ఉద్యమపాట పుస్తకాన్ని రాంబాబుకు అందజేశారని రాంబాబు గుర్తు చేసుకున్నారు. ఇదిలా ఉండగా కామిశెట్టి జాతీయ సాహిత్య పురస్కారంను 2018 డిసెంబరు ఒకటిన అందెశ్రీకి భద్రాచలంలో బహూకరించారు. 2018 నవంబరు 4న భద్రాద్రి రామయ్యను దర్శించిన సమయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో తెలంగాణ నిత్యకల్యాణం పచ్చతోరణంలా ఉండాలని, బంగారమైతే తెలంగాణ అంగడైతది పేర్కొన్నారు. గోదావరి అంటే తనకు ఎంతో ప్రాణమని, ఈ గోదావరి నిండుగా ప్రవహించి తెలుగునేల సుభిక్షంగా ఉండాలన్నదే తన ఆకాంక్షని ఆయన నాడు పేర్కొన్నారు. చివరిసారిగా అందెశ్రీ భద్రాచలానికి 2023లో రావడం జరిగింది.

అన్నా అని అప్యాయంగా పిలిచేవాడు..

డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్, కొత్తగూడెం



'అందెశ్రీ ఆకస్మిక మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యా. నన్ను అన్నా అని అప్యాయంగా పిలిచే ఆయన ఇక లేడన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. ఇటీవల దీపావళి రోజున ఫోన్ చేసిన ఆయన 'అన్నా బాగున్నావా' అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో నా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన జాతీయస్థాయి బాలోత్సవ్‌కు ప్రతీసారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలుమార్లు మా ఇంట్లో బసచేశారు. 2016బాలోత్సవ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన రచనలు, గేయాలు సమాజాన్ని జాగృతం చేసేవిగా ఉంటాయి. పెద్దగా చదువుకోకపోయినా జానపద సాహిత్యంతో ఎందరినో ఆకట్టుకుని అనేక ప్రసంశలు అందుకున్న అరుదైన వ్యక్తి అందెశ్రీ' అంటూ రమేష్‌బాబు కంటతడి పెట్టారు.



భద్రాద్రి రామాలయంలో 2018 నవంబరు 4న అందెశ్రీ

మిత్రుడిని కోల్పోవడం బాధాకరం

మండవ సుబ్బారావు, కవి, కొత్తగూడెం విద్యానగర్ కాలనీ

అందెశ్రీ మంచి మిత్రుడు. ఆయనతో అనేక పర్యటనలు చేశా. అగ్రజా, ఆచార్యా అంటూ పలకరించేవాడు. మహిళలను అక్కా అంటూ ఆత్మీయతను చూపేవాడు. అలాంటి అందెశ్రీ ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం.ఆయన మృతి రాష్ట్రానికి తీరనిలోటు. దాల్ సరస్సుకు అందెశ్రీతో కలసివెళ్లిన రోజులు ఏనాటికి మరిచిపోలేను. తెలంగాణ సమాజానికి రాష్ట్ర గీతాన్ని అందించిన అందెశ్రీ అందరి హృదయాల్లో బతికే ఉంటాడు.

తెలంగాణ ధృవతార అందెశ్రీ

పోటు రంగారావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి

మాయమైతపోతున్నడమ్మా మనిషన్న వాడు అనే పాట ద్వారా కనుమరుగవుతున్న మానవ సంబంధాలను వివరించిన అందెశ్రీ తెలంగాణ ధృవతారగా నిలిచారని, ఆయన మరణం ప్రజాస్వామ్య, లౌకికశక్తులకు తీరని లోటని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో అందెశ్రీ సంతాప సభను నిర్వహించారు. చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం పోటు రంగారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ చేసిన స్ఫూర్తి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన జరగటం లేదని బహిరంగంగా తన భావాన్ని ప్రకటించిన వ్యక్తి అందెశ్రీ అన్నారు. ప్రజాస్వామ్య ఉద్యమ పోరాటాల్లో దమ్ము, ధైర్యం కలగలిపిన ఆయన మరణించినా.. జీవించే ఉంటారన్నారు. ఈ సభలో టీఎస్‌టీఏఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వి. మనోహర్‌రావు, నాయకులు ఆర్.శివలలింగం, ఆవుల అశోక్, సీవై పుల్లయ్య, జి.రామయ్య, కె.అర్జున్‌రావు, సీహెచ్ శిరోమణి, ఝాన్సీ, నాగేశ్వరరావు, ప్రతాపనేని శోభ, శిరీష, హనుమంతరావు, లాల్మియా, శరత్, లక్ష్మణ్, కె.శ్రీను, ఆజాద్, రాకేష్, వెంకటేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అందెశ్రీకి ఖమ్మంలో పలువురి నివాళి..

హఠాన్మరణం చెందిన ప్రజాకవి అందెశ్రీకి సోమవారం రాత్రి ఖమ్మం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ పీపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ఆయన చిత్ర పటం వద్ద నివాళి అర్పించిన అనంతరం నగరంలో ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేఏసీ చైర్మన్ బిచ్చల తిరుమలరావు, పౌర హక్కుల సంఘం నాయకులు విప్లవ కుమార్, ప్రముఖ న్యాయవాది మేకల సుగుణరావు, సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం, తొలి దశ ఉద్యమకారులు విద్యాసాగర్, 'స్పర్శ' భాస్కర్, ముల్క సురేష్, బత్తుల సోమయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు, ప్రముఖ కవి డాక్టర్ సీతారాం, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ తెలంగాణ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, నాయకులు లింగన్న, కేవీ తెలంగాణ ఉద్యమకారులు స్వర్ణ సుబ్బారావు, నరేందర్, లింగాల రవికుమార్, టీఎన్జీవోస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ చారి, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు జి.నరేందర్ కార్మిక సంఘం శ్రీను రాజు,కళాకారులు, పాగి వెంకన్న, పమ్మి రవి, బొమ్మెర ముత్యం గురువయ్య, జాను, నాగేశ్వరరావు, రమణ, అబ్దుల్ రహమాన్, ఆజాద్, మస్తాన్, సురేష్, తదితరులు అందెశ్రీ కి నివాళులర్పించారు.

అండర్ 17 కబడ్డీ బాలికల విజేత ఖమ్మం

ముగిసిన రాష్ట్ర స్థాయి 69వ పాఠశాలల క్రీడా సమాఖ్య క్రీడలు
బాలికల రన్నరప్‌గా నిలిచిన నల్లగొండ
బాలుర విభాగంలో హైదరాబాద్ విజేత, రన్నరప్‌గా ఖమ్మం



రన్నర్స్‌గా ఖమ్మం జట్టు బాలురు

పినపాక/మణుగూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా పినపాక నియోజకవర్గ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్రస్థాయి 69వ అండర్ 17బాల బాలికల కబడ్డీ క్రీడా పోటీలు సోమవారం రాత్రితో ముగిశాయి. సోమవారం జరిగిన ఫైనల్స్‌లో బాలికల విభాగంలో ఖమ్మం, నల్లగొండ జట్లు తలపడగా ఖమ్మం బాలికల జట్టు విజేతగా నిలిచింది. రన్నరప్‌గా నల్లగొండ జట్టు, మూడోస్థానంలో మహబూబాబాద్ జిల్లా జట్టు బాలుర విభాగంలో ఖమ్మం, హైదరాబాద్ జట్లు తలపడగా హైదరాబాద్ జట్టు విజయాన్ని కైవసం చేసుకోగా.. ఖమ్మం బాలురజట్టు రన్నరప్‌గా నిలిచింది. మూడో విజేతగా వరంగల్ జట్టు నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించామని, రాష్ట్రం నలుమూలల నుంచి క్రీడాకారులు ఇక్కడికి వచ్చి ప్రతిభను చాటారన్నారు.

అంబరాన్ని అంటిన ఆనందం

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన జట్ల ఆనందం అంబరాన్ని అంటింది. బహుమతుల ప్రదాన సమయంలో క్రీడాకారుల కేరింతలతో క్రీడా ప్రాంగణం దద్దరిల్లింది. విజేతలకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కప్పును మెడల్స్‌ను విన్నర్స్ రన్నర్స్‌కు ఎమ్మెల్యే పాయం, పీవో రాహుల్ అందించారు. ఏర్పాట్లకు సహకరించిన కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, క్రీడల నిర్వహణలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన పీఈటీ, పీడీలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో కోటేశ్వరరావు, ఐఆర్ఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్, కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మణుగూరు డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాలో 187 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఖరీఫ్‌లో 2.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం
డీఎస్‌వో వరదరాజు



ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వివరాలు తెలుసుకుంటున్న డీఎస్‌వో వరదరాజు

జూలూరుపాడు, నవంబరు10 (ఆంధ్రజ్యోతి) : భద్రాద్రిజిల్లాలో ఈఏడాది ఖరీఫ్‌లో 2.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా సివిల్ సప్లయి అధికారి ఆర్.వరదరాజు తెలిపారు. సోమవారం ఆయన జూలూరుపాడులోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. సిబ్బంది నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 187 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వాటిలో ఇప్పటికే 169 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన కేంద్రాలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో 28 కేంద్రాలు, పీఏసీఎస్ ద్వారా 111 కేంద్రాలు, డీఆర్డీఏ ఆధ్వర్యంలో 13, జీసీసీ ద్వారా 35 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,389లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369ల మద్దతు ధరను ప్రకటించిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి అమ్మాలని కోరారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.500ల బోనస్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి ఆర్ఐ వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది సాయి, సునీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలో రామ్‌చరణ్‌కు బంగారు పతకం



రామ్‌చరణ్‌ను అభినందిస్తున్న డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి

ఖమ్మం స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ పోటీలలో ఖమ్మం నగరానికి చెందిన క్రీడా కారుడు కొమరం రామ్‌చరణ్ ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. సర్దార్ పటేల్ స్టేడియంలోని ఆర్చరీ శిక్షణా కేంద్రంలో నిత్యం శిక్షణ పొందుతున్న రామ్‌చరణ్ గత కొద్దికాలంగా పలు జిల్లా, రాష్ట్ర టోర్నీల్లో ప్రతిభ చూపుతుండటం విశేషం. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపి పతకం సాధించిన ఆయనను డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి, ఆర్చరీ కోచ్ నగేష్ తదితరులు అభినందించారు. భవిష్యత్ పోటీల్లో రాణించి ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

ధ్రువీకరణ లేని కాంటాలు సీజ్



తల్లాడలో తూకంను పరిశీలిస్తున్న అధికారులు

తల్లాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తల్లాడలోని పత్తి కౌంటర్ వద్ద సరైన ధృవీకరణలేని కాంటాలను తూనికలు కొలతల శాఖ అధికారులు సీజ్ చేసి రెండు కేసులు నమోదుచేశారు. సోమవారం తల్లాడలో తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి బి.ప్రవీణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ కె.సుభాష్ ఆధ్వ ర్యంలో తనిఖీ నిర్వహించారు. తూనికలు, కొలతల అధికారులు కళ్లుగప్పి తప్పుడు తూకం రిమోట్ ఉన్న పత్తి దళారీ వ్యాపారి పరారయ్యాడు. మిగిలి న రిమోట్ కంట్రోల్ తూకం సామగ్రి ఉన్న కొందరు దళారీ వ్యాపారులు కూడా అప్రమత్తమై తప్పించుకున్నారు.

గొర్రెల గుంపుపై కుక్కల దాడి

21 జీవాల మృత్యువాత.. రూ.2.50లక్షల నష్టం



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

నేలకొండపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దొడ్లో ఉంచిన గొర్రెల గుంపుపై వీధి కుక్కల గుంపు దాడి చేయటంతో ఒక పిల్లతో సహా 21 గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన నేలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. నేలకొండపల్లికి చెందిన మెట్టెల వెంకన్నకు మొత్తం 46 గొర్రెలున్నాయి. వెంకన్న తన పశువుల దొడ్డిని బాగు చేసుకునే క్రమంలో కొన్నిరోజులుగా ఎదురుగా ఉన్న పేరం నాగేశ్వరరావు పశువుల దొడ్లో తన గొర్రెలను రాత్రిపూట నిలుపుతున్నాడు. రోజులానే ఆదివారం కూడా తన గొర్రెలను ఆ దొడ్లోకి తోలి ఇంటికి వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు 6 వీధి కుక్కలు దొడ్డి గోడలను దూకి గొర్రెలపై విచక్షణా రహితంగా దాడి చేశాయి. కుక్కల దాడితో అరుస్తూ, భయంతో కకావికలమైన గొర్రెలను చూసి గొర్రెల అరుపులకు నిద్ర లేచిన దొడ్డి యజమాని పేరం వెంకటనర్సమ్మ గొర్రెల యజమాని వెంకన్నకు కబురు చేయగా వెంకన్న వచ్చి కుక్కలను బయటకు తరిమాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉన్న 46 గొర్రెల్లో 20 గొర్రెలు, ఒక గొర్రె పిల్ల కుక్కల దాడిలో మృతి చెందాయి. మరో రెండు గొర్రెలు తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నాయి. మృతి చెందిన గొర్రెలను చూసి వెంకన్న భోరున విలపించాడు. కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల విలువ సుమారుగా రూ.2.50 లక్షల పైనే ఉంటుందని తెలిపాడు. గొర్రల మృతితో తాను తీవ్రంగా నష్టపోయానని తనను ప్రభుత్వం సహృదయంతో ఆదుకోవాలని మెట్టెల వెంకన్న కోరుతున్నాడు.

బండి సంజయ్‌పై అభ్యంతరకర పోస్టుపెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

తల్లాడ/ ఖమ్మం క్రైం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నుద్దేశించి అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తల్లాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఖమ్మం నగరానికి చెందిన మౌలాలి అనే వ్యక్తి బండి సంజయ్ చనిపోయినట్టు రిప్ అనే అభ్యంతర పోస్టు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినందుకు అతనిపై కేసు నమోదు చేయాలని బీజేపీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె కృష్ణారావు తదితరులు ఎస్ఐకు ఫిర్యాదు చేశారు.

ఖమ్మంలో ఓ వ్యక్తిపై కేసు..

కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోల పై తప్పుడు మేసేజ్‌లు యాడ్‌చేసి సోషల్ వీడియోలు పెట్టిన వ్యక్తిపై ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్ నందు కేసు నమోదైంది. నగరంలోని వేణుగోపాల్ నగర్‌కు చెందిన ఎస్.కె.మౌలాలి అను వ్యక్తి వాట్సాప్ గ్రూప్‌ల్లో బండి సంజయ్ ఫోటోతో తప్పుడు మెసేజ్‌లు పెట్టి ఫార్వార్డ్ చేశారు. దీంతో ఖమ్మం బీజేపీ టూటౌన్ ఏరియా అధ్యక్షుడు దనియాకుల వెంకటనారాయణ యాదవ్, పలువురు బీజేపీ నాయకులు ఖమ్మం టూటౌన్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ముదిగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన ముదిగొండ మండలం వల్లభి-బాణాపురం గ్రామాల మధ్య సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంప్రాయికి చెందిన కుమార్(34)అనే వ్యక్తి గంప్రాయి నుంచి ఖమ్మం వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తూ ద్విచక్రవాహనం పైనుంచి పడి మృతిచెందాడు. గుండెపోటుతో మృతిచెందాడా...? గాయాలై మృతిచెందాడా అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై పోలీసు లకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

అశ్వారావుపేట రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఇద్దరికి దమ్మపేట జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి భవాని సోమవారం జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్ఐ యయాతిరాజు తెలిపారు. ఇద్దరికి రెండు రోజుల జైలుశిక్ష విధించగా సత్తుపల్లి జైలుకు తరలించినట్లు తెలిపారు. మరో ఐదుగురికి ఒకరోజు కమ్యూనిటీ సర్వీస్‌తో పాటు రూ.1000 జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

బస్సుకింద పడి యువకుడికి గాయాలు

ఇల్లెందుటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు కిందపడి యువకుడికి తీవ్రగాయాలైన ఘటన సోమవారం ఇల్లెందులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో చెప్పుల దుకాణం నిర్వాహకుడు నరేందర్ తన తల్లిని కొత్తగూడెం వెళ్లే బస్సును ఎక్కించేందుకు తాను కూడా బస్సు ఎక్కాడు. బస్సు కదులుతున్న సమయంలో కిందకు దిగబోతున్న క్రమంలో అదుపుతప్పి బస్సు చక్రం కింద పడడంతో కాలుకు తీవ్రగాయమైంది. క్షతగాత్రున్ని వెంటనే ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైనా చికిత్సల కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ఏపీ నుంచి వస్తున్న ఇసుక టిప్పర్ సీజ్

అశ్వారావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న ఇసుక టిప్పర్‌ను సోమవారం అశ్వారావుపేట పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. సోమవారం ఉదయం పోలీసులు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో పట్టణంలోని ఊట్లపల్లి సెంటర్‌లో ఏపీ నుంచి తెలంగాణకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ టిప్పర్ పట్టుబడిందని, దీంతో ఆ టిప్పర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ యయాతి రాజు తెలిపారు. ఈ టిప్పర్ కొవ్వూరు నుంచి దమ్మపేటకు వెళ్తన్నట్టు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య



ఏన్కూర్ నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని భగవాన్‌నాయక్ తండాలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం బానోత్ రవి, సుశీల దంపతుల ఏకైక కుమార్తె హేమశ్రీ(15)ఏన్కూర్ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతుంది. సోమవారం హేమశ్రీ పాఠశాలకు వెళ్లకుండా ఇంటివద్దనే ఉంది. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కూలిపనులకు వెళ్లిన తల్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా కూతురు కనిపించ లేదు. ఇంటి తలుపులు తెరిచి చూడగా ఇంట్లో మూలకు వేలాడుతున్న హేమశ్రీని చూసి రోదించటంతో చుట్టుపక్కలవారు వచ్చి చూసేసరికే మృతిచెందింది. ఒకానొక్క కూతురు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి రవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంధ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత బలవన్మరణం

అదనపు కట్నం వేధింపులే కారణం?
ఇల్లెందు మండలం లచ్చగూడెంలో ఘటన
పోలీసుల అదుపులో భర్త, అత్త, మామ



అంజలి (ఫైల్)

ఇల్లెందురూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం తేవాలని భర్త, అతడి కుటుంబసభ్యుల వేధింపులకు తీవ్ర మనోవేదనకు గురై న వివాహిత కమటం అంజలి(19) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భద్రాద్రి జిల్లా ఇల్లెందు మండలం లచ్చగూడెంలో సోమవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలివీ.. ఇల్లెందు మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన కమటం వెంకటేశ్వర్లు, రమ దంపతుల కుమార్తె అంజలిని ఆదే గ్రామానికి చెందిన సమీప బంధు వైన చిట్టూరి ఉపేందర్, ఉమ దంపతుల కుమారుడైన సాయికుమార్‌కు ఇచ్చి ఈఏడాది మే 14న వివాహం జరిపించారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఇంట్లోనే ఉన్న అంజలి పురుగుల మందు తాగింది. ఇది గమనించిన భర్త సాయికుమార్ హుటాహుటిన ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అంజలి సోమవారం ఉదయం మృతిచెందింది. అయితే తమ కుమార్తె మృతికి ఆమె భర్త సాయికుమార్, అతడి కుటుంబ సభ్యులే కారణమని మృతురాలి పుట్టింటి వారు ఇల్లెందు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెళ్లి సమయంలో కట్నంగా రెండెకరాల పొలం, రూ.5లక్షల నగదు, పది తులాల బంగారం ఇచ్చామన్నారు. పెళ్లయిన కొద్ది రోజులకే అల్లుడు అదనపు కట్నం కోసం అంజలిని వేధిస్తున్నాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే హైదరాబాద్‌లో డెకరేషన్ పనిచేస్తూ అక్కడే ఉండే సాయికుమార్ ప్రతీ 15రోజులకు ఒకసారి ఇంటికి వచ్చి వెళ్తుంటాడని, ఈక్రమంలో తనకు ఇచ్చిన కట్నం సరిపోలేదని మరికొంత ఇస్తేనే అంజలిని తనతో పాటు తీసుకెళ్తానని చెప్పాడని తెలిపారు. కానీ తమ కుమార్తెను ఇంట్లోనే బంధించి చిత్రహింసలు పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కొద్దిరోజుల క్రితం గ్రామంలోని పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా చేసి సాయికుమార్‌ను మందలించామని వివరించారు. అయినప్పటికీ రెండు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చిన సాయికుమార్, అతని తల్లిదండ్రులతో కలిసి అంజలిని చిత్రహింసలకు గురిచేశారని, వారి వేధిం పులు తాళలేక ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు. అంజలి మృతికి కారణమైన సాయికుమార్‌కు తగిన శిక్ష విధించాలని లచ్చగూడెం గ్రామస్థులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదుచేసిన పోలీసులు అంజలి భర్త సాయికుమార్, అతడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకున్నారు. ఎన్నో ఆశలతో సమీప బంధువుకిచ్చి వివాహం చేస్తే.. ఆరునెలల వ్యవధిలోనే అంజలి ఆత్మహత్య చేసుకోవడాన్ని పుట్టింటివారు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇక అంజలి ప్రస్తుతం నాలుగు నెలల గర్భవతి అని సమాచారం.



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఘనంగా మహాపుష్పాభిషేకం

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా సోమవారం నగరంలోని పలు శివాలయాలు, ఇతర ఆలయాలలో ప్రత్యేకపూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు, పూజలు సాయంత్రం మహా పుష్పాభిషేకం నిర్వహించారు. ఆలయ ఈవో రామకోటేశ్వరరావు ఆద్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా జిల్లాలోని పలు శివాలయాలు భక్తులతో కిటికిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకోని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో, ఉసిరిచెట్టు కింద దీపాలు వెలిగించారు. కొందరు భక్తులు నదులు, కాలువలు, వాగుల వద్ద దీపాలు వెలిగించారు.



గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో మహా పుష్పాభిషేకం



కూసుమంచి శివాలయాన్ని సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్ దంపతులు



ఎస్పీ ఆఫీస్ శివాలయంలో బారులు తీరిన భక్తులు





గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో హారతి ఇస్తున్న అర్చకుడు, దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పంటల కొనుగోలును పర్యవేక్షించాలి

- మండల ప్రత్యేక అధికారులు ప్రతీవారం తనిఖీ చేయాలి
- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

ఖమ్మంకలెక్టరేట్, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలును మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపుకలెక్టర్లు. పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డితో కలిసి సమీక్షించారు.ప్రత్యేక అధికారులు ప్రతీ శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందా లేదా అని పరిశీలించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. గురుకులాల, పాఠశాలల సందర్శించాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేసి భోజన నాణ్యత ను పరిశీలించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. 1నుంచి 5వతరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎఫ్ఎల్ చైల్డ్‌రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మిగిలిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలకు సంబంధించి నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.పద్మశ్రీ, డీఆర్డీవో ఎన్.సన్యాసయ్య, వివిధశాఖల జిల్లాఅధికారులుపాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంత్రుల నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధశాఖలనుంచి 152దరఖాస్తులు అందాయని, 21దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే పంపించాలన్నారు. పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని సూచించారు.సీఎం ప్రజావాణికి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారంవారం సమీక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్‌లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతాన్ని సమీక్షించాలన్నారు.

కుక్కల్ని పోషిస్తున్న కేఎంసీ

- ఆహార కేంద్రాలుగా పారిశుధ్య హాట్‌స్పాట్‌లు
- రహదారులు, పార్కులు, వీధుల వెంట గుంపులుగా విహారం
- మహిళలు, పిల్లలపై దాడులు



ఖానాపురం మినీ ట్యాంక్ బండ్ వద్ద కుక్కల గుంపు

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కుక్కల నియంత్రణపై న్యాయస్థానాల నుంచి అనేక తీర్పులను వెలువరిస్తున్నాయి. వీటిని నియంత్రించాలని పదే పదే చెపుతున్నాయి. ఐనప్పటికీ మార్పు రావటం లేదు. ఖమ్మం నగరంలోను రోజుకు 25నుంచి 30 మంది వరకు కుక్క కాటు బాధితులు జిల్లా హాస్పటల్‌లో ర్యాబీస్ ఇంజెక్షన్‌లు తీసుకుంటున్నారు. అయినా కేఎంసీ అధికారులు కుక్కల నియంత్రణపై సరైన చర్యలు తీసుకోవటం లేదు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో విలీన ప్రాంతాలైన అయినా పాండురంగాపురం, బల్లేపల్లి, జయనగర్ కాలనీ, ఖానాపురం, అల్లీపురం, బాలపేట, కైకొండాయిగూడెం, ముస్తాఫానగర్, వైఎస్ఆర్ నగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. విలీన ప్రాంతాల్లో సరైన పారిశుధ్య చర్యలు లేక పోవటంతో పాటుగా ఆయా ప్రాంతాల్లో ప్రైయివేట్ ఆటోల ద్వారా చెత్త సేకరణ చేస్తున్నారు. చెత్త సేకరణ సందర్భంగా ప్రైయివేట్ ఆటోల నిర్వాహకులకు ఒక్కోఇంటి నుంచి నెలకు రూ.80నుంచి రూ.100 వసూళ్ల చేస్తున్నారు. అలా డబ్బులు ఇవ్వని వారి వద్ద నుంచి చెత్త సేకరణ జరపటం లేదు. దీంతో చెత్తను ప్రైయివేట్ వాహనాలకు ఇవ్వలేని వారు వారి ఇళ్లలోని ఆహారపు పదార్థాలు, ఇతర వ్యర్థాలను ప్రధాన రహదారుల వెంట పడేస్తున్నారు. ఫలితంగా పారిశుధ్య హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయి. ఇలా ఆహారపు వ్యర్థాలు పడేసిన ప్రాంతాల్లో వీధికుక్కలు ఆహారం కోసం వచ్చి ఆయా ప్రాంతాల్లోనే ఉంటూ పిల్లలు పెట్టి కుక్కల గుంపులు గుంపులుగా మారుతున్నాయి. ముఖ్యంగా పాండురంగాపురం నుంచి ఖానాపురం వరకు ప్రధాన రహదారి వెంట కుక్కల బెడద అధికంగా ఉంటుంది. ఖానాపురం ట్యాంక్ బండ్‌కు వెళ్లే వాకర్స్ బిక్కు బిక్కుమంటూ చేతిలో కర్రలు పట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేఎంసీ అధికారులు జోక్యం చేసుకొని నగరంలోని కుక్కలను కంట్రోల్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



జయనగర్ ప్రధాన రహదారి వద్ద ఆహారం తింటున్న కుక్కలు

దయాకర్ స్వామికి కిన్నెర అవార్డు



ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ మిమిక్రీ ఆర్టిస్టు, టీవీ, సినిమా ఆర్టిస్ట్ జాతీయ స్థాయి అవార్డు గ్రహీత, మిమిక్రీ దయాకర్ స్వామికి కిన్నెర అవార్డును, సర్టిఫికెట్‌ను అందించారు. కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిన్నెరా 48 వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి మాయా వినోదం పేరిట మిమిక్రీ-మ్యాజిక్-మై ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మిమిక్రీ రాజు, మెజీషియన్ సామల వేణు,గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు ఈ అవార్డును దయాకర్ స్వామికి అందజేశారు.

భరతనాట్యంలో టెండర్‌రూట్స్ విద్యార్థిని ప్రతిభ



ఖమ్మంఖానాపురం హవేలి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం హార్వెస్ట్ టెండర్‌రూట్ స్కూల్ చెందిన చిన్నారి నిధి శ్రీనందన భరతనాట్యంలో ప్రతిభ చూపింది. భద్రశైల డ్యాన్స్ కాంపిటీషన్ -2025 ను పాల్వంచలో నిర్వహించారు. ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుంచి సుమారు 200 మంది నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. నిధి శ్రీనందనకు ప్రథమ బహుమతి లభించింది. నిర్వహకులు రాందేవ్ రామ్ చిన్నారికి ప్రశంసాపత్రంతో పాటు మెమొంటోను అందించారు. హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం రవిమారుతి, పార్వతిరెడ్డి చిన్నారి నిధిశ్రీ నందన ను అభినందించారు.

బీసీలకు రిజర్వేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, నవంబరు10(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీరిజర్వేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందించారు. ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు లింగనబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీ నుంచి తప్పుకునే ప్రయత్నం కనపడుతుందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, నాచబోయిన నరేష్, ముత్యాలరావు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

తిరుమలాయపాలెం,నవంబరు10(ఆంధ్రజ్యోతి):ఆటోలో తరలిస్తున్న గంజాయిని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని మేడిదపల్లికిచెందిన గుంజమహేష్, పిండిప్రోలుకు చెందిన పప్పుల కళ్యాణ్ కలిసి ఆటోలో మరిపెడ బంగ్లా నుంచి ఖమ్మం వస్తున్నారు. దీంతో తిరుమలాయపాలెంఎస్ఐ కూసుపుడి జగదీష్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం సంతరోడ్డులో తనిఖీలు చేస్తున్నారు. మహేష్, కళ్యాణ్ అనుమానస్పదంగా కనిపించడంతో ఆటోను తనిఖీ చేశారు. వందగ్రాములు ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

ధాన్యం కేంద్రం ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం,నవంబరు10(ఆంధ్రజ్యోతి):మండలంలో బచ్చోడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అఖిలపార్టీల ఆధ్వర్యంలో ప్రజవాణిలో వినతిపత్రం అందించారు. గ్రామంలో గతంలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, ప్రస్తుతం దానిని ఎత్తివేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల యాదగిరి, రమణ, ఎ.నరసయ్య, బి.రమేష్, వీరస్వామి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీటీవో



ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లారవాణాశాఖ అధికారిగా జగదీష్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన్ను కలిశారు.

బస్టాండ్‌లో పోలీసుల తనిఖీలు

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన భారీ పేలుడు నేపథ్యంలో నగరంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి నగరంలోని నూతన బస్టాండ్, సిటీ బస్టాండ్‌లలో పోలీసులు ప్రమాణికుల బ్యాగులు, బస్టాండ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీంచారు. ప్రయాణికుల ఐడి కార్డులను పరిశీలించారు.



వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన టౌన్ ఏసీపీ



రికార్డులు పరిశీలిస్తున్న ఏసీపీ రమణమూర్తి

ఖమ్మంక్రైం,నవంబరు10(ఆంధ్రజ్యోతి):వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను టౌన్‌ఏసీపీ రమణమూర్తి సోమవారం సందర్శించారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, సీసీటీఎన్ఎస్ అప్లోడ్, జనరల్‌డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటీషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ పీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు.స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని సిబ్బందికి సూచించారు. పాతనేరస్థుల నివాసాలను, కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో తెలుసుకున్నారు.

మార్కెట్‌లో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

ఖమ్మంమార్కెట్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ ఆవరణలలో సీసీఐ పత్తికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం అనుబంధం తెలంగాణ రైతు సంఘం జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన వారు పత్తి కొనుగోళ్లను, దక్కుతున్న ధరలను పరిశీలించారు. కిసాన్ కపాస్‌యాప్ రిజిస్ట్రేషన్‌ను ఉపసంహరించుకోవాలని, తేమశాతం విషయంలో సీసీఐనిబంధనలను సవరించాలని మార్కెట్ గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. పత్తి రైతులకు మద్దతుధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వై.విక్రమ్, మీరా, భూక్యా శ్రీనివాసరావు, మేరుగు సత్యనారాయణ, ఎర్రా గోపి,ఎర్రా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



ఆందోళన నిర్వహిస్తున్న తెలంగాణ రైతుసంఘం నాయకులు

ప్రభుత్వ కొలువు.. కాలక్షేపానికి నెలవు

కేఎంసీలో టైం పాస్ ఉద్యోగాలు

సెల్‌ఫోన్, సోషల్ మీడియా నిమగ్నం



సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియా చూస్తున్న ఉద్యోగి

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో గతంలో సోషల్ మీడియా రీల్స్ చేసి ఉద్యోగాలు డిమోషన్లు పొందారు. వారిని పారిశుధ్య విభాగంలోకి మార్పు చేశారు. అయినా ఇంకా కేఎంసీ కార్యాలయంలో ఉద్యోగుల తీరు మాత్రం మారటం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో అవసరానికి మించిన స్థాయిలో ఉద్యోగులు ఉండటంతో ఖాళీగా ఉండలేక సోమవారం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకఉద్యోగి కుర్చీల్లో కూర్చొని, మరో కుర్చీలో కాళ్లు పెట్టి సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియా చూస్తూ టైంపాస్ చేస్తున్నారు.

23న ఉమ్మడి జిల్లా కళాకారుల వనసమారాధన

మధిరరూరల్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): ఈనెల23న ఉమ్మడి జిల్లాల స్థాయి కళాకారుల వనసమారాధన నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు తెలిపారు. మధిర శివారులోని ఆత్కూరు అబ్బూరి రామకృష్ణ మామిడితోటలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించే ప్రజా ప్రభుత్వం

మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని సావదానంగా విని నిర్ణీత సమయంలో పరిష్కరించే ప్రజా ప్రభుత్వం ఉందని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. డివిజన్ల నుంచి వచ్చిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, మెప్మా, ఇతర విభాగాల అధికారులకు సూచించారు. అలాగే ఖమ్మం నగరంలోని నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్ కార్యాలయాల్లో అధికారులు ప్రజావాణి కార్యక్రమం చేపట్టారు. స్థానికంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి గంధం వసుంధర, ఇంచార్జీ ఈఈ ధరణ్, టీఎంసీ గుడిపూడి సుజాతరాణి, పారిశుద్య పర్యవేక్షకులు సాంబయ్య పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

పట్టుదలతో చదవాలి

కొణిజర్ల, నవంబరు10(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో పట్టుదలతో చదవాలని జిల్లా అకడమిక్‌మానిటరింగ్ అధికారి ప్రభాకర రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని పెద్దమునగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించారు. పదో తరగతి గదికివెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య తదితరులుపాల్గొన్నారు.

కరాటే పోటీల్లో రెజోనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ



ఖమ్మంస్పోర్ట్స్‌నవంబరు10(ఆంధ్రజ్యోతి):ఇటీవల జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారని రెజోనెన్స్ పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, క్రిష్ణవేణి తెలిపారు. రోహిత్, మనోతేజ్, భవిష, పృధ్వీరాజ్ స్వర్ణపతకాలు సాధించారని చెప్పారు. అద్నాన్, కౌశిక్‌గౌడ్, ఉబైద్, దిషిత, దేష్నలు రజత, నవదీప్, హాస్మిత కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులు ఛాంపియన్స్ ట్రోఫీని సైతం సాధించారని తెలిపారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు.

ఏదీ క్రమబద్ధీకరణ?

(5వ పేజీ తరువాయి)

ఉంచారు. ఇందులో ఖమ్మంకార్పొరేషన్‌తో పాటు సుడా పరిధిలోని మండలాలు, గ్రామ పంచాయతీల్లోను ఈప్రక్రియ నత్తనడక నడుస్తుంది. ప్రభుత్వం ఖజానా నింపుకునేందుకు ఎల్‌ఆర్‌ఎస్‌ను వేగవతం చేసేందుకు రాయితీ కలిపించి లబ్దిదారులనుంచి సొమ్ము తీసకున్నప్పటికి ఎల్1, ఎల్2, ఎల్3 దశల్లో దరఖాస్తులన్నీ పెండింగ్‌లో ఉంచుతున్నారు. అవి ఎందుకు పెండింగ్‌లో ఉంచుతున్నారో కూడా చెప్పడంలేదు.. తమ దరఖాస్తులకు మోక్షం ఎప్పుడని దరఖాస్తుదారులు ఖమ్మం కార్పొరేషన్‌తోపాటు మునిసిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

కొర్రీలతో కష్టాలు..

వాస్తవానికి ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించిన తర్వాత దరఖాస్తులు లెవల్ 1స్టేజీలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి క్లియర్ చేయాలి. ఆర్వాత లెవల్ 2 స్టేజీలో కూడా దరఖాస్తులు క్లియర్ చేయాలి. ప్రొసీడింగ్స్ మాత్రం లెవల్3 స్థాయిలో మునిసిపల్, కార్పొరేషన్ కమిషనర్లు, జిల్లాపంచాయతీ లేదా స్థానిక సంస్థల అసిస్టెంట్ కలెక్టర్లను మంజూరు చేయాల్సి ఉంది. అయితే కొన్ని చెరువు శిఖాలు, వాగులు, ఏర్లు, బఫర్‌జోన్‌లో, కొన్ని ప్రభుత్వ భూముల కింద ఉన్నాయని కొర్రీలు పెడుతూ అర్హత ఉన్న దరఖాస్తులను సైతం క్లియర్ చేయడంలేదు. దీంతో ఎక్కడి దరఖాస్తులు అక్కడే పెడింగ్‌లో ఉంచుతున్నారు. లబ్ధిదారులు అడిగితే సాకులు చెబుతూ తిప్పించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు రియల్ బ్రోకర్లు ప్లాట్ల యాజమానుల వద్ద మళ్లీ అదనంగా డబ్బులు గుంజేందుకు ఎరవేస్తున్నారు. ప్రభుత్వ ఆఫీసులకు మీరు వెళితే పనులు కావు మేంచూసుకుంటామంటూ కొందరు సొమ్ములు తీసుకుని ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్‌ను బ్రోకర్లే ఇప్పిస్తున్నారు. ఎవరైనా పైస్థాయిలో ఫిర్యాదు చేయాలనుకుంటే తమప్లాటుకు ఎక్కడ కొర్రీపెట్టి బ్రేక్‌వేస్తారన్న భయం దరఖాస్తుదారుల్లో ఉంది. ప్రభుత్వ నోటిఫికేషన్‌కు ఆశపడి క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లించినా నిర్ణీత గడువులోపు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆదేశాలున్నా ఏదో ఒక వంకచూపుతూ పెండింగ్‌లో పెడుతున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా రిజిస్ట్రేషన్ ప్లాట్లకు ముప్పుతిప్పలు పెడుతున్నారు.



నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు

తల్లాడ, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ఐకేపీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు నాణ్యతప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రాల వారు బస్తాలను నేరుగా రైతులకు ఇవ్వకుండా ఏఈవోతో తేమశాతం పరిశీలించిన తర్వాత అంచనా బ్యాగులు నిర్ధారించిన తర్వాత మాత్రమే ఆరైతుకు తూకాలు వేసే హమాలీలకు అందజేయాలన్నారు. ఏ ఒక్కరైతుకు కూడా ధాన్యం నాణ్యతప్రమాణాలు లేకుండా టోకెన్లు, విశ్లేషణపత్రాలు జారీ చేయవద్దని ఆదేశించారు. ఈసమవేశంలో ఏవో ఎండీ తాజుద్దీన్, ఏపీఎం రవికుమార్ తదితరులున్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిద్దాం

సత్తుపల్లిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజన, ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలని సత్తుపల్లి ఎంఈవో నక్కా రాజేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు టీ-శాట్, టీఎస్ జీహెచ్ఎంవో సంయుక్తంగా నిర్వహించిన ప్రతిభ పోటీలలో గెలుపొందిన విజేతలకు సోమవారం పాతసెంటర్‌లోని హైస్కూల్‌లో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.శైలకుమారి, ఉపాధ్యాయులు టీ.ప్రసాద్, వేము రత్నాకర్, రమణమ్మ, వీ.నాగమణి, జీ.వెంకటరమణ, శ్రీను, తేజశ్విని, జీ.మురళీ, కృష్ణారావు, శ్రీదేవి, అక్బర్ తదితరులున్నారు.

బోనకల్: మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో సోమవారం టీ-శాట్ టీఎస్‌జీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. ఎంఈవో దామాల పుల్లయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆత్మ చైర్మన్ వెంకటేశ్వరరావు

వైరా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గరికపాడు, దాచాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆత్మకమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, గరికపాడు సొసైటీ అధ్యక్షుడు అయిలూరి కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు తమ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు పొందాలని సూచించారు. ఏవో మయాన్ మంజూఖాన్, ఏఈవో సైదులు, సొసైటీ సీఈవో అంజయ్య, ఆత్మ కమిటీ సభ్యుడు గడిపూడి రామకృష్ణ, గూడూరు రామిశేషిరెడ్డి, బాణాల కృష్ణమాచారి, గోసు రాధాకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, నల్లాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

నాన్‌వెజ్ దుకాణాల ప్రారంభం

మధిర రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మధిరలోని సమీకృత మార్కెట్లో నూతనంగా నిర్మించిన నాన్‌వెజ్ షాపులను సోమవారం ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్తా, నాయకుడు పాటిబండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో ఈ షాపులను కేటాయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అన్నవరం, పంచారామాలు చూసొద్దాం..

» కార్తీక మాసం సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు » ప్రత్యేక ప్యాకేజీతో శబరిమలకు.. పిక్నిక్‌లకు



ఆదివారం రాత్రి సత్తుపల్లి డిపో నుంచి బయల్దేరిన బస్సులు(ఫైల్)

సత్తుపల్లిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ సర్వీసులను నడిపిస్తుంది. కార్తీక మాసం ప్రారంభమైన నాటి నుంచి టీజీఎస్‌ఆర్టీసీ సత్తుపల్లి డిపో నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన అన్నవరం, పంచారామాలైన అమరావతి(అమరేశ్వరుడు), భీమవరం(సోమేశ్వరుడు), పాలకొల్లు(శ్రీరరామ లింగేశ్వరుడు), ద్రాక్షారామం(భీమేశ్వరుడు), సామర్లకోట(కొమరలింగేశ్వరుడు), అరుణాచలంకు భక్తులు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలిపారు.

నవంబరు 16న చివరి సర్వీస్

మరుసటి రోజు అంటే కార్తీక సోమవారాలలో పుణ్యక్షేత్రాలకు భక్తులు చేరుకునేలా ప్రతి ఆదివారం ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ఈనెల 9న అన్నవరం, పంచారామాలకు డీలక్స్ బస్సులు బయల్దేరి వెళ్లగా ఈనెల 16న కార్తీక మాసం ముగింపు సందర్భంగా 16న ఆఖరి సర్వీస్ నడపనున్నారు. అన్నవరం (88555)కు ఒక వైపు చార్జీగా పెద్దలకు రూ.570, పిల్లలకు రూ.330 వసూలు చేస్తుండగా పంచారామాల(64097)కు పెద్దలకు రూ.1,500, పిల్లలకు రూ.770గా నిర్ణయించారు. ఇప్పటి వరకు అక్టోబరు 26, నవంబరు 2న విజయవంతంగా అన్నవరం, పంచారామాలకు బస్సులను నడపగా ఆర్టీసీ ఆదాయంలోనూ ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ముందంజలో ఉంటుంది.

అయ్యప్పస్వాములు కోసం శబరిమలై యాత్రకు ప్రత్యేక ప్యాకేజీలతో కావలసిన రోజున సూపర్‌లగ్జరీ బస్సులు నడుపుతున్నారు. 30మంది భక్తులు ఉన్నట్లయితే బస్సును ఏర్పాటు చేయడంతో పాటు గురుస్వామి, ఇద్దరు మణికంఠలు, ఇద్దరు వంటస్వాములకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నారు. పూర్తి వివరాల కోసం డిపో మేనేజర్ 9866619189, 9550767375, 7382858470, 9505198590లను సంప్రదించవచ్చు. ముందస్తు రిజర్వేషన్ కోసం సత్తుపల్లి బస్టాండ్‌ను చేరుకుని బుక్ చేసుకోవచ్చునని డీఎం తెలిపారు.

ప్రయాణికులే దైవంగా భావిస్తున్నాం



● సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత

పూర్తిగా బస్సును బుక్ చేసుకునే బృందాలుగా వెళ్లె భక్తుల సౌకర్యార్థం వారు ఎక్కే ప్రదేశానికి బస్సు నడిపిస్తామని, భక్తుల సౌకర్యార్థం 30మంది భక్తులు ఎక్కడున్నా వారి వద్దకు బస్సు పంపించి బుకింగ్ చేపిస్తు న్నాం. ఇప్పటి వరకు మూడుసార్లు అన్నవరం, పంచారామాలకు విజయవతంగా డీలక్స్ బస్సులను పంపించాం. ఈనెల 16న ఆదివారం రాత్రి 9గంటలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశాం. శబరిమలై కూడా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్ నడిపిస్తాం. ఇంకా కార్తీక మాసం పిక్నిక్ స్పెషల్ బస్సులు కూడా వారు కోరుకున్న ప్రాంతాలకు అద్దె ప్రాతిపదికన ఇస్తాం.

బోరుబావులకు నిధులు కేటాయించాలని వినతి

సత్తుపల్లిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గిరివికాస్ పథకం కింద మంజూరైన బోరుబావుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని గిరిజనులు సోమవారం భద్రాచలంలో ఐటీడీఏ పీవో బీ.రాహుల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లి మండలంలో ఏజన్సీ గ్రామమైన యాతాలకుంటలో గిరిజన రైతుల కోసం 2021లో మంజూరైన గిరివికాస్ బోరుబావులకు నిధులు విడుదల కాకపోవడంతో నేటికి నిర్మాణం పూర్తికాలేదని రైతులు వాపోయారు. దీంతో నీటిపారుదల సౌకర్యం లేక వర్షాలపై ఆధారపడుతున్నామని, పంటలు ఎండిపోవడంతో పాటు అకాల వర్షాలతో పంట చేతికి రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

పట్టుదలతో చదవాలి

కొణిజర్ల, నవంబరు10(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో పట్టుదలతో చదవాలని జిల్లా అకడమిక్‌మానిటరింగ్ అధికారి ప్రభాకరరెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని పెద్దమునగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పదో తరగతి గదికివెళ్లివిద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే పట్టుదలతో చదివితే అనకున్న స్థాయిలో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య తదితరులుపాల్గొన్నారు.

సీతారామ కాల్వ నీరు చెరువులోకి వెళ్లేలా చూడాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

పెనుబల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీతారామ ప్రాజెక్టు కాల్వ నేరుగా రైతుల పొలాలకు మార్కింగ్ చేస్తున్నారని, అలా కాకుండా నేరుగా చెరువులోకే నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని తాళ్లపెంట రైతులు తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. కాల్వ కింద ఉన్న 10, 20కుంటల రైతుల భూములు కోల్పోతున్నామని తెలిపారు. మా గ్రామానికి చెందిన భూములకు సాగునీరందించేందుకు మంత్రి తుమ్మల 2000వ సంవత్సరంలోనే రూ.కోటితో లిఫ్ట ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా తాళ్లపెంట, బ్రహ్మాళకుంట, కర్రాలపాడు రైతులు రెండు పంటలు సాగుచేసుకుంటున్నామని సీతారామ ప్రాజెక్టు నీటిని తమ చెరువులోకి మళ్లించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సెమీ కిస్మస్ సంబురాలను విజయవంతం చేయాలి



సెమీ క్రిస్మస్ సంబురాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏనోష్‌కుమార్

కల్లూరు, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): కల్లూరు పట్టణంలో డిసెంబరు 9న జరగనున్న సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలను విజయంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్‌కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక టీజీఎం వర్షిప్ సెంటర్ నందు సోమవారం అఖిల భారత క్రైస్తవ సమైక్య సంఘం తరుపున సెమీ క్రిస్మస్ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మండల అధ్యక్షుడు ఎబినేజర్, ప్రేయర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నిర్మల్‌కుమార్, దాసరి డేవిడ్‌రాజు, కెనడి రాజు, ఒనేసిము, దయాకర్, జాన్‌పరంజ్యోతి, జీవన్‌కుమార్, దాసు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సుగుణమ్మ మృతి

చింతకాని, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఐ సీనియర్ నాయకురాలు వంకాయలపాటి సుగుణమ్మ (92) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందారు. సోమవారం సీపీఐ జిల్లా నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగం హేమంతరావు, జమ్ముల జితెందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సింగు నర్సింహరావు, ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జున్‌రావు, దూసరి గోపాలరావు, ఆళ్ల రవీందర్, తాళ్లూరి యాదగిరి, గుడిపూడి మాధవరావు, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభద్రత మన బాధ్యత

సత్తుపల్లిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజాభద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సంక్షేమమే మన బాధ్యతగా స్వీకరించాలని సత్తుపల్లి పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు. సోమవారం రాత్రి సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ ప్రజాభద్రత చట్టంలో భాగంగా షాపింగ్‌మాల్స్ హోటల్స్ రెస్టారెంట్స్ స్కూల్స్ కళాశాలల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



రావినూతలలో అర్ధనారీశ్వర అవతారంలో విగ్రహాన్ని అలంకరించిన దృశ్యం

సత్తుపల్లిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా స్థానిక శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు సోమవారం భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. రామకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

కొణిజర్ల/తల్లాడ/బోనకల్: కార్తీకమాస మూడవ సోమవాం సందర్భంగా ఆయా మండలాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి లక్షబిల్వార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



తల్లాడలో ....



సత్తుపల్లిలో....



కొణిజర్లలో పూజలు చేస్తున్న మహిళలు

ఉమ్మడి జిల్లా క్రీడల్లో కుంచపర్తి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పెనుబల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎంజేపీటీబీసీ డబ్ల్యూఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మంజిల్లాస్థాయిలో మధిర మండలం కృష్ణాపురంలో జరిగిన అండర్-17 క్రీడా పోటీల్లో కుంచపర్తి బాలుర పాఠశాల(కుప్పెనకుంట్ల) విద్యార్థులు విజభేరి మోగించారు. కబడ్డీలో ద్వితీయ స్థానం, 400మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 800మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం, 1500మీటర్లలో తృతీయ స్థానాలు సాధించారు. డిస్కత్రోలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు తెలిపారు. పీఈటీ రాజశేఖర్, విద్యార్థులను అభినందించారు.

ఏదీ క్రమబద్ధీకరణ?

(5వ పేజీ తరువాయి)

ఉంచారు. ఇందులో ఖమ్మంకార్పొరేషన్ తో పాటు సుడా పరిధిలోని మండలాలు, గ్రామ పంచాయతీల్లోను ఈప్రక్రియ నత్తనడక నడుస్తుంది. ప్రభుత్వం ఖజానా నింపుకునేందుకు ఎల్ఆర్ఎస్‌ను వేగవతం చేసేందుకు రాయితీ కలిపించి లబ్ధిదారుల నుంచి సొమ్ము తీసుకున్నప్పటికి ఎల్1, ఎల్2, ఎల్3 దశల్లో దరఖాస్తులన్నీ పెండింగ్‌లో ఉంచుతున్నారు. అవి ఎందుకు పెండింగ్‌లో ఉంచుతున్నారో కూడా చెప్పడంలేదు.. తమ దరఖాస్తులకు మోక్షం ఎప్పుడని దరఖాస్తుదారులు ఖమ్మం కార్పొరేషన్‌తోపాటు మునిసిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

కొర్రీలతో కష్టాలు..

వాస్తవానికి ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించిన తర్వాత దరఖాస్తులు లెవల్ 1స్టేజీలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి క్లియర్ చేయాలి. ఆర్వాత లెవల్ 2 స్టేజీలో కూడా దరఖాస్తులు క్లియర్ చేయాలి. ప్రొసీడింగ్స్ మాత్రం లెవల్3 స్థాయిలో మునిసిపల్, కార్పొరేషన్ కమిషనర్లు, జిల్లాపంచాయతీ లేదా స్థానిక సంస్థల అసిస్టెంట్ కలెక్టర్లను మంజూరు చేయాల్సి ఉంది. అయితే కొన్ని చెరువు శిఖాలు, వాగులు, ఏర్లు, బఫర్‌జోన్‌లో, కొన్ని ప్రభుత్వ భూముల కింద ఉన్నాయని కొర్రీలు పెడుతూ అర్హత ఉన్న దరఖాస్తులను సైతం క్లియర్ చేయడం లేదు. దీంతో ఎక్కడి దరఖాస్తులు అక్కడే పెడింగ్‌లో ఉంచుతున్నారు. లబ్ధిదారులు అడిగితే సాకులు చెబుతూ తిప్పించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు రియల్ బ్రోకర్లు ప్లాట్ల యాజమానుల వద్ద మళ్లీ అదనంగా డబ్బులు గుంజేందుకు ఎరవేస్తున్నారు. ప్రభుత్వ ఆఫీసులకు మీరు వెళితే పనులుకావు మేం చూసుకుంటామంటూ కొందరు సొమ్ములు తీసుకుని ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్‌ను బ్రోకర్లే ఇప్పిస్తున్నారు. ఎవరైనా పైస్థాయిలో ఫిర్యాదుచేయాలనుకుంటే తమప్లాటుకు ఎక్కడ కొర్రీపెట్టి బ్రేక్‌వేస్తారన్న భయం దరఖాస్తుదారుల్లో ఉంది. ప్రభుత్వ నోటిఫికేషన్‌కు ఆశపడి క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లించినా నిర్ణీత గడువులోపు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆదేశాలున్నా ఏదో ఒక వంకచూపుతూ పెండింగ్‌లో పెడుతున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా రిజిస్ట్రేషన్ ప్లాట్లకు ముప్పుతిప్పలు పెడుతున్నారు.

ఉచిత చేపపిల్లలతో లబ్ధిపొందాలి: ఎంపీడీవో

కారేపల్లి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లతో లబ్ధిపొందాలని ఎంపీడీవో శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద చెరువులలో పెంచుకునేందుకు ప్రభుత్వం ద్వారా వచ్చిన చేపపిల్లలను ఆయన మత్స్యకారులకు పంపిణీ చేసి మాట్లాడారు. 7లక్షల55వేలపిల్లలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో మల్లల రవీంద్రప్రసాద్, మత్స్యకారుల జిల్లా సిబ్బంది దొంతు సరిత, భానుప్రసాద్, లక్ష్మణరావు, నవీన్‌కుమార్, పాల్గొన్నారు.

294 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

కారేపల్లి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలో రెండవ విడుత 294 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మండల హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ మొదటి విడతలో 700 ఇండ్లు మంజురు అయ్యాయన్నారు. ఐటీడీఏ ద్వారా రెండవ విడుత 294 ఇండ్లు కేవలం ఎస్టీలకే మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాగేంద్రబాబు కోరారు.

మానవత్వం చాటుకున్న వైరా తహసీల్దార్

వైరా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరాలో సోమవారం జాతీయ ప్రధాన రహదారిపై సాయిబాబా మందిరం సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పూణె నుంచి ద్విచక్రవాహనంపై ఒడిశాకు వెళ్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సౌరబ్ మహంతి అదుపుతప్పి గాయపడ్డాడు. అదే సమయంలో అటువైపు కారులో వెళ్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు గాయపడిన మహంతిని గమనించి వెంటనే తన కారులో వైరాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైరా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసిన డాక్టర్లు ఆతర్వాత అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ విజయ్‌చంద్ర

ముదిగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి):నాణ్యమైన విత్తనాలు, ఎరువులను డీలర్లు రైతులకు విక్రయించాలని మధిర ఏడీఏ విజయ్‌చంద్ర సూచించారు. సోమవారం ముదిగొండ రైతు వేదికలో విత్తన డీలర్లు, సొసైటీ సీఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు చట్టాలకు లోబడి పనిచేయాలని, ఎరువులను పీవోఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో సరిత, ఏఈవో మౌనిక, డీలర్లు పాల్గొన్నారు.

అందెశ్రీకి నివాళి



ఠాగూర్ విద్యాసంస్థల్లో అందెశ్రీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

వైరా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల్లో సోమవారం ప్రముఖ కవి, రచయిత అందెశ్రీకి నివాళులర్పించారు. క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ తదితరులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెడిసిన్‌లో సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

వైరా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరాలోని శాంతినగర్‌కు చెందిన మెడికో ఆదూరి జస్వంత్‌ను సోమవారం జైభీమ్ వారియర్స్ కమిటీ సభ్యులు సన్మానించారు. మహవీర్ మెడికల్ కాలేజీలో జస్వంత్ మెడిసిన్‌లో ఉచిత సీటు సాధించినందుకుగానూ ఆసభ్యులు సన్మానించి అభినందించారు. పమ్మి అర్జున్, మోదుగు లక్ష్మయ్య, పమ్మి దాసు, కుక్కల నాగభూషణం, కరిశ రమేష్ పాల్గొన్నారు.

23న ఉమ్మడి జిల్లా కళాకారుల వనసమారాధన

మధిర రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మధిరలో శ్రీసీతారామాంజనేయ కళాపరిషత్ మాటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 23న ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి కళాకారుల వనసమారాధన నిర్వహించబడునని కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు పుతుంబాక శ్రీ కృష్ణప్రసాద్, అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు తెలిపారు. సోమవారం మధిరలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మధిర శివారులోని ఆత్కూరు అబ్బూరి రామకృష్ణ మామిడితోటలో ఈ వనసమారాధన ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు జిల్లాలస్థాయిల కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చింతకాని: మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో సోమవారం చింతకాని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులు రాజకీయ, ఆర్థిక ఆర్థిక పరంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ గొల్ల రాధాకృష్ణమూర్తి, ఆర్యవైశ్య కార్పోరేషన్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, రాష్ట్ర కార్యదర్శి చారుకుంట్ల లక్ష్మీ నరసింహమూర్తి, కొంచెం కృష్ణారావు, పాల్వాయి సీతయ్య, మిట్టపల్లి రవి, చేడే వెంకటేశ్వరరావు, కనకచర్ల రాజారావు, మడిపల్లి భాస్కర్, నాగుబండి వెంకటనారాయణ, చల్లా కృష్ణారావు, కొండా దుర్గాశంకర్, తేలుకుంట్ల శ్రీనివాసరావు, వేములపల్లి సూర్యనారాయణ, తేలుకుంట్ల ఓంకార్, తేలుకుంట్ల శంకర్‌రావు, విజయ్‌కుమార్, పెనుగొండ రామారావు పాల్గొన్నారు.



చింతకానిలో వనసమారాధనలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

నేటినుంచి రిటైర్డ్ ఉద్యోగుల దీక్షలు

సత్తుపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నేటి నుంచి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రిలే నిరాహార దీక్షలు జిల్లా కేంద్రంలో చేపట్టనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం సత్తుపల్లిలోని డివిజన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును, ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర బెనిఫిట్స్ రాకపోవడం పెన్షనర్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కార్యక్రమంలో వైకుంఠరావు, బాల నాగేశ్వరరావు, జీ.విశ్వనాధం, సాయి, సొంటి నారాయణ, వరప్రసాద్‌రెడ్డి, శేషాచార్యులు, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సింగరేణి ఉత్పత్తిలో సింహభాగం సత్తుపల్లిదే



షావెల్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న జీఎంలు

సత్తుపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో 72మిలియన్ల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగాకా అందులో సింహభాగం సత్తుపల్లి ఏరియాదేనని ఓపెన్ కాస్టల జనరల్ మేనేజర్ డీవీఎస్. సూర్యనారాయణరాజు అన్నారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ బేస్‌వర్క్‌షాప్ నందు 6.5క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన రూ.4.51కోట్ల విలువైన టాటా హిటాచీ షావెల్‌ను సత్తుపల్లి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ పీవో ఎన్‌వీఆర్.ప్రహ్లాద్, సూర్యనారాయణరాజు, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, కల్యాణ్‌రామ్, దేవదాస్, సముద్రాల సుధాకర్, నరసింహారావు, నీలపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.